www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

విలేకరులు కావలెను:



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 57 | గురువారం | 19, డిసెంబర్ 2024 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥




# అదానీ, ప్రధాని
# దేశ పరువు తీశారు

- అదానీపై కేసీఆర్, బీఆరెస్ వైఖరి ఏమిటో చెప్పాలి.
- మీరు ప్రజల వైపా.. అదానీ వైపా?
- మోదీ, కేసీఆర్ వేర్వేరు కాదు
- చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నెక్లెస్‌రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద నుంచి పార్టీ శ్రేణులతో కలిసి భారీ ప్రదర్శనగా రాజ్ భవన్‌కు బయలుదేరిన సీఎం.
- ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చలో రాజ్ భవన్ కార్యక్రమం



హైదరాబాద్, డిసెంబర్ 18 (వార్త వేదిక సూర్య): 75 ఏళ్లుగా కాంగ్రెస్ ఎంతో కష్టపడి దేశ ప్రతిష్ఠను పెంచింది. అదానీ, ప్రధాని ప్రపంచం ముందు మన దేశ పరువు తీశారు. అమెరికాకు సంబంధించిన సంస్థలకు అదానీ లంచాలు ఇచ్చారని అమెరికా విచారణ సంస్థలు నివేదిక ఇచ్చాయి. దేశ పరువు ప్రతిష్టను మంటకలిపిన అదానీపై విచారణ చేపట్టాలని రాహుల్ గాంధీ పార్లమెంట్ లో డిమాండ్ చేశారు. లోక్ సభలో రాహుల్ గాంధీ నిలదీసినా ప్రధాని నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ఈ అంశంపై మాట్లాడేందుకు ముందుకు రావడం లేదు. అందుకే ఇవాళ దేశ వ్యాప్తంగా రాజ్ భవన్ ముట్టడికి కాంగ్రెస్ పిలుపునిచ్చింది..

ఈ నేపథ్యంలో టీపీసీసీ ఆధ్వర్యంలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం మిగతా 2లో..

# అదానీకి ఏజెంట్‌గా కొమ్ముకాస్తున్నావు

- దావోస్ వెళ్లి అదానీతో రూ. 12,400 కోట్ల అగ్రిమెంట్లు
- నీది నిజంగా అదానీ అవినీతి మీద పోరాటం నిజమా?!
- వెంటనే అగ్రిమెంట్లు రద్దు చేసి నిజాయితీ చాటుకో..
- రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతి ఇచ్చావు
- సీఎం రేవంత్ రెడ్డి రోడ్ల మీద సర్కస్ ఫీట్లు
- రేవంత్ రెడ్డిని చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుంది
- అసెంబ్లీ బయట డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు పెట్టాలి
- కొంతమంది సభ్యులు డ్రింక్ చేసి సభకు వస్తున్నారు
- సభలోకి వచ్చి ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియడం లేదు
- ఎంబీబీఎస్ అడ్మిషన్లలలో తప్పుడు నియమాలు
- వందల మంది స్థానిక అభ్యర్థులకు నష్టం జరిగింది
- మెడికల్ విద్యార్థులకు జరిగిన నష్టానికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ దే
- లోకల్ కోటా నిబంధనలు స్థానికుల అవకాశాలను దెబ్బ తీస్తాయి
- నేడు కాంగ్రెస్ తెచ్చిన లోకల్ కోటాను హైకోర్టు రద్దుచేసింది
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యంగ్యాస్త్రాలు
- హరీశ్‌రావు పట్ల పోలీసులు అత్యుత్సాహం..
- శాసనసభ ప్రవేశ మార్గంలో పేపర్లు లాక్కున్న పోలీసులు
- ఆటో డ్రైవర్లకు సంఘీభావం..
- ఖాకీ దుస్తుల్లో అసెంబ్లీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు
- ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం




హైదరాబాద్, డిసెంబర్ 18 (వార్త వేదిక సూర్య): సీఎం రేవంత్ రెడ్డి రోడ్ల మీద చేస్తున్న సర్కస్ ఫీట్లు చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. మొదటి రోజు శాసనసభకు అదానీ, రేవంత్ అక్రమ సంబంధం మీద నిరసనగా టీషర్ట్స్ వేసుకొని వస్తే అడ్డుకున్నారు. తమను సభా ప్రాంగణంలోకి కూడా అడుగు పెట్టనివ్వలేదు. ఈ రోజు రాజ్ భవన్ వద్ద అదానీ అవినీతి గురించి మాట్లాడినట్లు రేవంత్ సర్కస్ చేసిండు. అక్కడికి వెళ్లి కూడా కేసీఆర్ గురించి, బీఆర్ఎస్ గురించే మాట్లాడిండు తప్ప, అదానీ అవినీతి గురించి మాట్లాడింది తక్కువ. మీ పోరాటం అదానీ మీద అయితే మొదటి రోజు మమ్మల్ని ఎందుకు అసెంబ్లీ రాకుండా అడ్డుకున్నావు. నిరసన తెలిపే అవకాశం కూడా ఎందుకు ఇవ్వలేదు. మేము అడుగుతున్నా ఎందుకు అసెంబ్లీలో చర్చ పెట్టడం లేదు అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు.

దావోస్ వెళ్లి అదానీతో రూ. 12,400 కోట్ల అగ్రిమెంట్లు చేసుకున్నవు. నీకు నిజంగా అదానీ అవినీతి మీద పోరాటం చేయాలనుకుంటే ముందు వెంటనే అగ్రిమెంట్లు రద్దు చేయ్. నీ మాటల్లో నిజాయితీ ఉంటే, వంద కోట్లు వాపస్ ఇచ్చినట్లు రూ. 12,400 కోట్ల అగ్రిమెంట్ రద్దు చేసుకోవాలి. అగ్రిమెంట్లు రద్దు చేసి నీ చిత్తశుద్ధిని నిరూపించుకో రేవంత్ రెడ్డి అని హరీశ్‌రావు సవాల్ చేశారు. రామన్నపేటలో డ్రైపోర్టు కోసం ల్యాండ్ ఇస్తే సిమెంట్ ఫ్యాక్టరీకి అనుమతి ఇచ్చావు. అదానీ కోసం పోలీసులను పెట్టి అరెస్టులు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేశావు. పోలీసు పహారా మధ్య పబ్లిక్ హియరింగ్ చేశావు. అదానీకి ఏజెంట్‌గా కొమ్ముకాస్తున్నావు. ప్రజల కోరిక మేరకు సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. డైవర్షన్ పాలిటిక్స్, సర్కస్ ఫీట్లు తప్ప ఇంకే లేదు. మీ డబుల్ స్టాండర్డ్‌కు నిదర్శనం మీ చిత్తశుద్ధి లేని పోరాటం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అదానీ దేశ పరువు తీసిండు అని రేవంత్ రాజ్ భవన్ వద్ద అన్నడు. మరి నువ్వు దావోస్ వెళ్లి ఒప్పందాలు చేసుకొని తెలంగాణ పరువు తీశావు. అదానీకి రెడ్ కార్పెట్ వేసి రాష్ట్ర పరువు తీశావు. మిగతా 2లో..



### అదానీ గురించి మాట్లాడే
# అర్హత రేవంత్‌కు లేదు

### గురివింద చందంగా కాంగ్రెస్ వ్యవహారం

### సిఎం ధర్నా చేయడం దారుణం: కిషన్ రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన మంత్రివర్గ సహచరులతో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హైదరాబాద్ రాజ్ భవన్ ముందు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి వ్యవహారం గురివింద గింజ సామెతను తలపిస్తోందని.. అదానీ అంశంపై మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రూ. 100 కోట్లు అదానీ కంపెనీ నుంచి సీఎస్ఆర్ ఫండ్స్ రూపంలో తీసుకుని ఒప్పందాలు తీసుకున్నారని.. ఎందుకోసం రూ. 100 కోట్ల సహాయం అడిగారో, ఎందుకు కలిసి ఫొటోలు దిగారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వందకోట్ల మిగతా 2లో..

### ప్రజలకు భరోసానిచ్చేలా
# భూ భారతి

- ధరణి స్థానంలో భూ భారతి
- ఇక పక్కాగా రెవెన్యూ రికార్డులు
- ప్రజలకు భరోసానిచ్చేలా కొత్త చట్టం
- ధరణి సమస్యలకు చెక్ పెట్టే విధంగా మార్పులు
- అన్ని వర్గాలతో చర్చలు..సలహాలతో కొత్త చట్టం
- వివాదాల పరిశీలనకు కొత్తగా ట్రిబ్యునల్ ఏర్పాటు
- గ్రామానికో రెవెన్యూ అధికారి నియామకం
- అసెంబ్లీలో కొత్త రెవెన్యూ చట్టం తెచ్చిన ప్రభుత్వం
- గత పాలకుల ధరణి మోసాలను ఎండగట్టిన పొంగులేటి



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): ధరణిలో జరిగిన అవతవకలను అరికట్టి, రైతులకు న్యాయం చేయాలన్న సంకల్పంతోనే భూ భారతిని తీసుకుని వస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. భేషజాలకు పోయి 'ధరణి'ని మార్చడం లేదని ప్రజా సమస్యల పరిష్కారానికే ఆ పోర్టల్‌ను రద్దు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన పోర్టల్ వల్ల 4 నెలలు రిజిస్ట్రేన్లు జరగలేదన్నారు. శాసనసభలో 'భూభారతి' బిల్లును పొంగులేటి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ధరణితో అనేక మంది ఇబ్బందులు పడిన మాట వాస్తవం. ఆ పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని హామీ ఇచ్చాం.. ఇప్పుడు వేస్తున్నాం. ధరణి స్థానంలో భూభారతిని తీసుకొస్తున్నాం. మిగతా 2లో..

### ఫార్ములా ఈ-రేస్‌పై
# దమ్ముంటే చర్చ పెట్టండి

- మీడియాకు లీకులెందుకు? సభలో చర్చకు పెట్టండి
- సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నా
- సీఎం రేవంత్‌రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగలేఖ



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): ఈ- కార్ రేస్‌లో కుంభకోణం జరిగిందని, ఆ కేసులో త్వరలో తనను అరెస్టు చేస్తారంటూ మీడియాకు లీకులు ఇస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే, ఆ అంశంపై శాసనసభలో చర్చ పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. ఆ మేరకు ఆయన సీఎంకు బహిరంగ లేఖ రాశారు. బహిరంగలేఖ పూర్తి పాఠమిదీ.. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో మీ ప్రభుత్వం కొన్ని నెలలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మీద, ముఖ్యంగా నా మీద అనేక నిరాధార అరోపణలు చేస్తున్నది. ఇదే విషయం మీద ఈ వారం మీ ఆధ్వర్యంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ కూడా జరిగినట్టు వార్తా కథనాలు వచ్చాయి. ఇదే అంశం మీద కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం వచ్చిందని రకరకాల లీకులు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మీడియాకు ఇస్తున్నారు. ఈ అంశం మీద నాలుగు గోడల మధ్య చర్చ కన్నా రాష్ట్ర శాసన సభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరిగితే నిజానిజాలు ఏమిటో అందరికీ తెలుస్తాయి. తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా-ఈ రేస్ నిర్వాహకులతో ఒక ఒప్పందం చేసుకున్నది. 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకున్నది. ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ. 700 కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది అని నీల్సన్ సంస్థ మిగతా 2లో..

### త్వరలో హైడ్రా
# పోలీస్ స్టేషన్లు

- హైడ్రా రాక ముందు అనుమతి ఇచ్చిన ఏ కట్టడాలనూ హైడ్రా కూల్చదు
- 5000 పైగా ఫిర్యాదులను హైడ్రా పరిష్కరించింది
- కూల్చివేతలకు సంబంధించి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరణ




హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): హైడ్రాకు సంబంధించి ఇప్పటివరకూ జరిగిన పురోగతి, భవిష్యత్ కార్యాచరణ, చెరువుల పరిరక్షణ, ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై హైడ్రా కమిషనర్ ఏఆర్ రంగనాథ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకారంగా.. హైడ్రా రాక ముందు అనుమతి ఇచ్చిన ఏ కట్టడాలనూ హైడ్రా కూల్చదు. అనుమతి లేకుండా కట్టిన నివాస గృహాలు జూలై 2024కి సిద్ధమై, వాటిలో నివాసం ఉంటే హైడ్రా కూల్చదు. అనుమతులు లేకుండా కట్టిన వాణిజ్య, వ్యాపార కట్టడాలను మాత్రం ఎప్పుడు కట్టినా FTLలో ఉంటే కూల్చడం జరుగుతుంది. గతంలో అనుమతులు ఇచ్చి.. తరువాత వాటిని రద్దు చేస్తే.. ఆ కట్టడాలు అక్రమ కట్టడాలు అవుతాయి. అవి నివాసాలు మిగతా 2లో..

### కేంద్రం నుంచి చట్ట ప్రకారం
# రావాల్సిన నిధులు తెస్తున్నాం..

- శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా నేను, మా సహచర మంత్రులు ఎప్పటికప్పుడు కేంద్ర మంత్రులను కలిసి సమాఖ్య స్ఫూర్తిని గౌరవిస్తూ చట్ట ప్రకారం మాకు రావాల్సిన నిధుల వాటా ఇంత ఉంది ఆ మేరకు నిధులు ఇవ్వాలని కోరుతున్నాం. ఆ మేరకు నిధులు తీసుకొస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలి పారు. బుధవారం శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వివిధ పథకాల కింద రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధుల వివరాలపై ప్రశ్నించగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం పది ఏళ్లలో సాధించిన దాని కంటే మా ప్రభుత్వం కేంద్రం నుంచి అధికంగా నిధులు సాధించిందని డిప్యూటీ సీఎం వివరించారు. గత పది సంవత్సరాలుగా కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన నిధులు, గత ఏడాది కాలంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన నిధుల వివరాలతో తాను సభకు వచ్చానని తెలిపారు. కేంద్రం రాష్ట్రానికి నేరుగా నిధులు కేటాయించదు.



ఆ ప్రభుత్వం నిర్దేశించుకున్న ప్రత్యేక పథకాల ద్వారా నిధులు కేటాయిస్తుందని వివరించారు. మా ప్రభుత్వం ప్రతి విషయంలోనూ పారదర్శకంగా ఉంటుంది, మేము ఏ వివరాలను దాచుకునే వాళ్ళం కాదని అన్నారు. కేంద్రం జీఎస్టీ బిల్లును తీసుకురాగా గత ప్రభుత్వం మద్దతునిచ్చిందని.. ఆ తర్వాత వారు బిజెపితో వైరం పెట్టుకున్నారని అన్నారు.



### మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలసి కిషన్ రెడ్డి రాక

### రూ.430 కోట్లతో అత్యాధునిక సౌకర్యాల కల్పన

# 28న చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవం

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): ఆధునీకరించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఈనెల 28న రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించనున్నారు. దీంతో ఇది మహా నగరంసిగలో మరో మణిహారం కానుంది. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సుమారు రూ. 430 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ టెర్మినల్ ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఈ స్టేషన్ భవనంలో ఆరు ఎస్కలేటర్లు, ఏడు లిఫ్ట్‌లు, ఆరు బుకింగ్ కౌంటర్లు, పురుషులు, మహిళలకు వేర్వేరు వెయిటింగ్‌హాళ్లు, హైక్లాస్ వెయిటింగ్ ఏరియా, గ్రౌండ్ ఎలోర్‌లో ఎగ్జిక్యూటివ్ లాంజ్ ఉంది. మొదటి అంతస్తులో కెఫెటేరియా, రెస్టారంట్, రెస్ట్‌రూమ్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కొత్త డిజైన్‌లో ప్రయాణికుల రాకపోకలకు విశాలమైన స్థలం (కాన్కోర్స్), ముందువైపు ప్రకాశవంతమైన లైటింగ్‌తో ఆధునిక ఎలివేషన్‌ను తీర్చిదిద్దారు. ప్రయాణికులకు ఉచిత వై సదుపాయం కల్పించను న్నారు. హైదరాబాద్ శివారులోని ఈ టెర్మినల్ అందుబాటులోకి వచ్చాక.. పలు రైళ్లు ఇక్కడి నుంచే ప్రారంభం కాను న్నాయి. తద్వారా జంటనగరాల్లోని మిగతా 2లో..

# "చలో రాజ్ భవన్" కార్యక్రమంలో పాల్గొన్న పీర్జాదిగూడ కాంగ్రెస్ నాయకులు

### తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో భారీగా ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

**మేడ్చల్ పీర్జాదిగూడ వార్త వేదిక సూర్య డిసెంబర్ 18:** అమెరికాలో గౌతమ్ ఆధాని పై ఆర్థిక అవకతవకలు,నేరారోపణలు, అవినీతి, మోసం,మని లాండరింగ్, మార్కెట్ మనిపులేషన్ లాంటి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, మణిపూర్ లో జరిగిన అల్లర్లు, విధ్వంశాలపై మోడీ సర్కార్ స్పందించకపోవడంతో మోడీ వైఖరిని ఖండిస్తూ ఏఐసిసి పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఛలో రాజ్ భవన్' కార్యక్రమం విజయవంతమైంది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన నిరసన ర్యాలీ నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహం నుంచి రాజ్ భవన్ వరకు సాగింది. ఈ యొక్క నిరసన కు మద్దతుగా రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రులుపాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్,టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అధ్యక్షతన పీర్జాదిగూడ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో "చలో రాజ్ భవన్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,పీర్జాదిగూడ మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్,ఉపాధ్యక్షులు మహ్మద్



మజర్, వెంకటేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిరాం గౌడ్, సీనియర్ నాయకులు ,మహేష్,శ్యామ్, సాయి రెడ్డి, పఠాన్, మహేశ్వరప్ప మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శారదా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల కోసం దేశ ప్రజల కోసం త్యాగాలు చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర

### సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి

**మహేశ్వరం (వార్తవేదిక సూర్య):** భారత స్వాతంత్ర పోరాటంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం ఆత్మ బలిదానాలు చేసి జైలు జీవితాలు గడిపిన వీర చరిత్ర కలిగిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 26న జరిగే ఉత్సవాల వాల్ పోస్టర్ ను మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్,మండల కార్యాలయం లెనిన్ నగర్‌లో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు భూములు పంచాలని ప్రభుత్వ ఎజెండాగా మార్చిన ఘన చరిత్ర సిపిఐ పార్టీది అని అన్నారు. శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని దేశంలో నరేంద్ర మోడీ, ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నల్ల డబ్బును తీసుకువచ్చి పేదవాళ్లకు జీరో అకౌంట్ లో 15 లక్షలు వేస్తామని వేయలేదని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని ధరలు నియంత్రించలేదని ఇవన్నీ చేయకపోగా వైశమ్యాలు రెచ్చగొట్టి మత రాజకీయాలు చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి



విరుద్ధంగా పాలన సాగిస్తూ జెమినీ ఎన్నికలు తీసుకువచ్చి రాష్ట్రాల హక్కులను హరించే విధంగా చేయడం దుర్మార్గం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం చంద్రశేఖర్ రెడ్డి,గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు పిచ్చిరాజు గిరిజన సంఘం జిల్లా నాయకులు రమావత్ చత్రు నాయక్, జటావత్ రెడ్యా నాయక్, కేతావత్ శీను నాయక్, వడిత్య దత్తు నాయక్, సిపిఐ నాయకులు వీరస్వామి, మొగులయ్య, సిహెచ్ శ్రీనివాస్, నందు,పి విజయ్,మహిళా సంఘం నాయకులు మీసాల లక్ష్మమ్మ,,కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# తెరపైకి కొత్త మున్సిపాలిటీల ప్రతిపాదన

### ప్రతిపాదిత మొయినబాద్ మున్సిపాలిటీని చిలుకూరు పేరుతో ఏర్పాటు చేయాలి

### తెలంగాణ తిరుపతిగా పేరొందిన చిలుకూరు బాలాజీ ఉన్న చిలుకూరు పేరుతో కొత్త మున్సిపాలిటీని ప్రతిపాదించాలి

### జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి

**మొయినాబాద్ డిసెంబర్ 18( వార్తా వేదిక సూర్య):** కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్న నేపథ్యంలో... మొయినాబాద్ మండల కేంద్రంగా కొత్త మున్సి పాలిటీ పేరుతో తెరపైకి ప్రతిపాదన తెస్తుంది ఈ మున్సిపాలిటీ పరిధిలో అధిక జనాభా మరియు రెవెన్యూ చిలుకూరు గ్రామంలోనే ఉన్నందున కొత్త మున్సిపాలిటీకి చిలుకూరుపేరును ప్రతిపాదించా లని జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి పేర్కొంటున్నారు చిలుకూరి గ్రామంలో గ్రామస్తుల వివరణ తీసు కోవాల్సిన అవసరం ఉందన్నారు.

మొయినాబాద్ మండలంలోని అజీజ్ నగర్ హిమాయత్ నగర్ ఎన్కేపల్లి చిలుకూరు, పెద్దమంగళారం సురంగల్ ఈ 6 గ్రామాలను కలుపుతూ కొత్త మున్సిపాలిటీ కానీ జనాభా, రెవెన్యూ అధికంగా ఉన్న చిలుకూరు గ్రామపంచాయతీలో కొత్త మున్సిపాలిటీని ప్రతిపాదించాలని జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి కోరారు.







# ఎల్బీనగర్ జోన్‌లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

### జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద బిజెపి కార్పొరేటర్లు నిరసన - జోనల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేత

**ఎల్‌బి నగర్, 18 డిసెంబర్, (వార్త వేదిక సూర్య):** గత ఆరు నెలల నుండి ఎల్బీనగర్ జోన్ లోని అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేకపోవడం జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద బుధవారం బిజెపి కార్పొరేటర్లు కమిషనర్ లోపలికి వెళ్లకుండా ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఒక్కో డివిజన్ కు 50వేల ఓటర్లు ఉన్నారని అభివృద్ధి విషయంలో నిధులు విడుదల చెయ్యకపోవటం వలన ప్రజలకు సమాధానం చెప్పలేక పోతున్నట్లుగా తెలిపారు. అత్యధికంగా పన్నులు కడుతున్న ప్రజల సమస్యలు తీర్చలేక పోతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఓల్డ్ సిటీ కి అధిక నిధులు కేటాయించి మాకు మొండి చెయ్యి చూపిస్తుందని ఆరోపించారు. బిజెపి కార్పొరేటర్ లామనీ మాకు నిధులు కేటాయించడం లేదన్నారు. మా సమస్యలపై జోనల్ కమిషనర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం వినతి పత్రం అంద జేశారు. జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ నా పరిధిలో ఉన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. నిధులు విడుదల అంశంపై జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకొని హామీ ఇచ్చారు.

జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సమ రంగారెడ్డి, బిజెపి కార్పొరేటర్లు బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, వంగ మధుసూదన్ రెడ్డి, రంగ నరసింహ గుప్తా, నాయి కోటి పవన్ కుమార్, ఆకుల శ్రీవాణి, చింతల అరుణ సురేందర్ నాథ్ యాదవ్, మొద్దు లచ్చిరెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.








# బషీర్ మృతదేహానికి నివాళులర్పించిన అందెల శ్రీరాములు యాదవ్


**మహేశ్వరం, వార్త వేదిక సూర్య:** మహేశ్వరం మండల్ బిజెపి మైనారిటీ మోర్చా సీనియర్ నాయకులు బషీర్ అనారోగ్య కారణంగా మరణించడంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, బషీర్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు, బషీర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, బిజెపి సీనియర్ నాయకులు ప్రకాష్, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఫరీద్, బిజెపి మండల అధికార ప్రతినిధి ఎల్లంపల్లి మల్లేష్, యువమోర్చా నాయకులు నరేష్, చింటూ, మైనారిటీ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 17వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం

### - కౌన్సిలర్ ఉషారాణి

**గండిపేట్,(వార్త వేదిక సూర్య):** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నానని కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. వార్డు పరిధిలోని మార్కెట్ యార్డ్, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఆవరణలో నిత్యం చీకట్లు ఉంటుండడంతో బుధవారం హైమాస్ట్ లైట్లను కౌన్సిలర్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. స్థానికంగా






ప్రజలు ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయించడం జరిగిందన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నా నని వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ఉద్దేశం అని కౌన్సిలర్ వివరించారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ శ్రీకాంత్, రాజేష్, లోకేష్, కనకరాజు, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కుండేకుమార్ గురుస్వామి మహా పడిపూజకు చిక్కిరి శ్రీకాంత్‌కు ఆహ్వానం

### కుమార్ గురుస్వామి చేతుల మీదుగా శ్రీకృష్ణ భగవద్గీతను చిక్కిరి శ్రీకాంత్‌కి అందజేశారు

### తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్

**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహాపడిపూజ శ్రీ బుక్క కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ జరుగును కావున గ్రామస్తులు అందరూ తప్పక విచ్చేసి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ప్రార్థన.



అన్నప్రసాద ప్రభువు కుండే దామోదర రేవంత్, ముఖ్య అతిథిగా శ్రీ బుక్క కిట్టు గురుస్వామి, కుండే వెంకటేష్, గురు స్వామి, శ్రీనివాస్ రెడ్డి, గురుస్వామి, భాగం కృష్ణ,గురుస్వామి, జంగి రెడ్డి, గురు స్వామి భజన మండలి, కుండే లక్ష్మమ్మ నరసింహా గార్ల ఆశీస్సులతో పూజ స్థలం పెద్దపులి నాగారం మహేశ్వరం మండలం రంగారెడ్డి జిల్లా మహా పడిపూజ కార్యక్రమం ప్రారంభం అవుతుంది.

## మాతృదేవోభవ అనాధాశ్రమం ఆధ్వర్యంలో

# 150 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**నిరుపేదలకు ఎల్లప్పుడు సంస్థ ద్వారా సేవలు సహాయ సహకారాలు ఉంటాయి.**

**మాతృ దేవోభవ సంస్థ అధినేత గట్టు గిరి**

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగాం గ్రామంలో మాతృదేవోభవ అనాధ ఆశ్రమం నిర్వాహకులు గట్టు గిరి ఆధ్వర్యంలో 150 మంది వృద్ధులకు దుపట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలికాలంలో వృద్ధులు మానసిక వికలాంగులు ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని గమనించుకొని దుప్పట్లను ఇవ్వడం జరిగిందని తెలిపారు, నిరుపేదలకు కూడా మాలాంటి వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎలాంటి ఇబ్బందులు ఉన్న మాకు సమాచారాన్ని ఇస్తే సహాయానికి



ముందుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ శంకరయ్య,మాజీ సర్పంచ్ గడ్డం శంకరయ్య,



మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం యాదయ్య,మాజీ వార్డు సభ్యులు మంచాల ఏసు,యువజన కాంగ్రెస్ మండల నాయకులు నాతి లక్ష్మణ్ గౌడ్, కానుగుల వెంకటయ్య, బోద్రగోని శివ,బోద్రగోని అశోక్,బోద్రగోని రవి,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీలో పనిచేస్తున్న

# సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

**- సిఐటియు డిమాండ్**

**- ఎంపిడివోకి వినతిపత్రం అందజేత**

మోటకొండూరు,డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12769 గ్రామపంచాయతీలలో పని చేస్తున్న 60000 మంది కార్మికుల అందరికీ పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ పైల గణపతి రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు సుధాకర్ గార్లులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో మూటకొండూరు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిన్నటి రోజున జరిగిన చలో ఇందిరా పార్క్ కార్యక్రమానికి పోకుండా అడ్డుకున్న పోలీసులు అడ్డుకున్న సందర్భంగా అక్రమ అరెస్టులు నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అనంతరం సమస్యలను పరిష్కరించాలని మండల పరిషత్ అధికారి ఎంపిడిఓకి వినతిపత్రం సమర్పించి అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యాన్ని గ్రామాలను కాపాడుతున్న పారిశుద్ధ్య కార్మిక పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి కనీస వేతనం



26.000 అమలు చేయాలని రిటర్మెంట్ బెనిఫిట్స్ 10.00000 కల్పించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అతి ప్రమాదకరమైన ప్రభుత్వం ప్రవేశపెట్టిన మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని గత ప్రభుత్వం 9500 చేసాయి ఈ ప్రభుత్వం 1 సంవత్సరమైనా గ్రామపంచాయతీ కార్మి కులను పట్టించుకోవడం దారుణమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కన్వీనర్ ఫోట్ట యాదమ్మసిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లూరి ఆంజనేయులు మండల కన్వీనర్ వద్దెబోయిన మహేందర్ టౌన్ కన్వీనర్ చెరుకు అనిల్ కొల్లూరు సుధాకర్ జిల్లా నాయకులు గోసంగి పరమేష్ ఆదపు ఇస్తారు వంగపల్లి బాబు గందవల్ల నరసింహాసుదర్శన్ మదర్ మన మైసయ్య శ్రీధర్ ఎల్లమ్మ లక్ష్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి

**- భూక్య సంతోష్ నాయక్**

యాదగిరిగుట్ట, డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య): మంగళవారం లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ, ఈరోజు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బిర్లా ఐలన్న మరియూ భువనగిరి లో కలిసి భారతదేశంలో 12 కోట్ల లంబాడీలు తెలంగాణ రాష్ట్రంలో 47 లక్షల లంబాడి ప్రజలు ఉన్నారు.

ఇట్టి బంజారా జీవితాలను జాగృతం చేసి, సత్ మార్గంలో నడవడానికి కృషిచేసినటువంటి బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ యొక్క జయంతిని



ఆప్షనల్ హాలిడేగా కాకుండా, ఒకరోజు ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని, అట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చెప్పేసి అసెంబ్లీలో మాట్లాడాలని ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు బీర్ల ఐలన్న మరియూ బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లెటర్ ప్యాడ్ ద్వారా కోరడం జరిగింది.

కాంగ్రెస్ ప్రజా పాలనలోని ఇందిరమ్మ రాజ్యంలోనైన గిరిజనుల యొక్క ఆత్మ గౌరవానికి, గిరిజనుల యొక్క హక్కులను కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎంపీటీసీ శ్రీహరి నాయక్,ఎల్ పి హెచ్ సి ఆలేరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు నరేష్ నాయక్, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగ నాయక్, మేడ్చల్ జిల్లా మండల అధ్యక్షులు శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## మోడల్ స్కూల్ ఘటనపై నిజ నిర్ధారణ కమిటీ వేసి కారకులపై చర్యలు తీసుకోవాలి: ఏఐఎస్ఎఫ్

రామన్నపేట,డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య): వలిగొండ మండలం లోని లోతూకుంట ఆదర్శ పాఠశాల లో సందర్శించిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ మాట్లాడుతూ వలిగొండ మండలంలోని లోతుకుంట ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు గురువారం రోజు ఉదయం రాగిజావ తాగే సమయంలో ఇంకా ఎంతసేపు తాగుతారని విద్యార్థుల పట్ల కిరాతకంగా ప్రవర్తిస్తూ చేతులపై కొట్టడంతో విద్యార్థులకు చేతులు విరగడం జరిగిందని ఘటనకు కారణమైన వారి పై నిజ నిర్ధారణ కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా విద్యాధికారి తో ఫోన్ లో మాట్లాడితే ఘటన సంబంధించి ఆదర్శ పాఠశాల డైరెక్టర్‌కి పంపించమని చెప్పారని ఆయన తెలిపారు.

జిల్లా కలెక్టర్ పాఠశాలను సందర్శించి ఘటన పై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు పూర్తిగా నయం అయ్యే వరకు ప్రభుత్వమే చికిత్స అందించాలని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంక్షేమ హాస్టళ్లపై ఆదర్శ పాఠశాలలపై మరియు గురుకుల పాఠశాలలపై నిరంతరం జిల్లా కలెక్టర్ , ఉన్నతాధికారుల పర్యవేక్షణ జరగాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు సాయి కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బూడిద సాయి, చరణ్, వంశి తదితరులు పాల్గొన్నారు.

## బరువెక్కిన హృదయానికి బాల్య మిత్రుల భరోసా 26,000 వేల రూపాయల ఆర్థిక సహాయం

యాదగిరిగుట్ట డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య): బుధవారం బ్రాహ్మణ పల్లి గ్రామంలో ఇటీవలే మరణించిన ఆలకుంట్ల నరేష్ వారి కుటుంబ ఆత్మకు శాంతి కలిగి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని వేడుకున్నట్లు తెలిపారు పిల్లలకు భరోసాగా నిలిచారు వారి బాల్యమిత్రులు, 2008-09



సభ్యులకు తోటి మిత్రులు (2008-09) పదవ తరగతి బ్యాచ్ కి చెందిన మిత్రులు 26000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు అకాల మరణంతో బాధపడుతున్న భరోసాగా నిలిచి మానసిక ధైర్యాన్ని కలిపించి వారికి ఆర్థిక సహాయంగా 26 వేల రూపాయలను అందించి సానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ తన సంవత్సరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుద్దాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో అట్ల రంజిత్ రెడ్డి, పూల వెంకన్న, ఈదునూరి సంతోష్, వట్టిపల్లి బిక్షం, శనిగంశేఖర్, మేడ సురేష్, తాళ్లపల్లి చిరంజీవి,బాల్య మిత్రులు పాల్గొని ఆర్థికసాయం అందజేసి మనోధైర్నాన్ని కల్పించి అండగా ఉంటామని తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు తరుణ్ ఫౌండేషన్ చేయూత

ఆత్మకూరు ఎం, డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య): పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుర్రం తరుణ్ కుమార్ 6వ వర్ధంతి సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడలు నిర్వహించి ప్రథమ ద్వితీయ బహుమతులను తరుణ్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రం లావణ్య నరసింహ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు తరుణ్ పౌండేషన్ సహకారంతో భోజనలు ఏర్పాటు చేయడం జరిగింది ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న నిరు పేద విద్యార్థుల పై చదువులకు గాని క్రీడల ప్రోత్సాహానికి గాని తమ ఫౌండేషన్ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ జడ్పిటీసీ నరేందర్ గుప్త, మాజీ ఎంపిటీసీ సోలిపురం మల్లారెడ్డి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జి వెంకట నర్సయ్య, పిడి జెట్ట రవీందర్, తదితరులు పాల్గొన్నారు.









## సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరహార దీక్షలు

సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య): సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష సందర్భంగా రాష్ట్ర సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర నాయకుడు సికిలామెట్ల శ్రవణ్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలి అని రెగ్యులరైజ్ చేసేంత వరకు తక్షణంగా మినిమం టైం స్కేల్ చేయాలి,ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి అని ఇట్టి డిమాండ్ల పై ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంచాల దశరథ ,నరసింహ, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ అంటేనే త్యాగాలు, పోరాటాలు : సంగిశెట్టి క్రిస్టఫర్

రామన్నపేట,డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రం అంటేనే త్యాగాలు పోరాటాలు మరి అలాంటి పోరాటాలు త్యాగాలు చేసిన త్యాగధనులను నేటి వరకు గుర్తించకపోవడం దుర్మార్గమని గుర్తించడంలో ఎందుకు ఆలస్యం జరుగుతుందని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్.బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు అనేకమంది త్యాగదనులు పోలీసుల చేతుల లాఠీ దెబ్బతిని చేతులు విరిగి కాళ్ళు విరిగి జైలు జీవితం గడిపి నష్టపోయారని అలాంటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు



ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 250 గజాలు ఇంటి స్థలం 25వేల రూపాయల పెన్షన్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

రామన్నపేట, డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య): వలిగొండ మండలంలోని తుకుంట మోడల్ స్కూల్ ను యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు వేముల నాగరాజు వ్యవసాయ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి సిరుపంగి స్వామిలు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులపై దాడికి




పాల్పడ్డ ప్రిన్సిపల్‌ను విచారించారు. అనంతరం గాయపడ్డ విద్యార్థిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నిజా నిజాలు తెలుసుకొని ప్రిన్సిపల్ ను సస్పెండ్ చేయాలన్నారు.

విద్యార్థులపై దాడి జరిగి ఆరు రోజులు గడుస్తున్నా చర్యలు తీసుకోవాల్సిన జిల్లా విద్యాధికారులు విద్యార్థులపై దాడి ఘటనను చోద్యం చూస్తున్నట్టు చూస్తున్న పరిస్థితి ఉన్నది వెంటనే డీఈవో నిర్లక్ష్యం వీడాలి. ఇలాంటి ఘటనలు జిల్లాలో దురదృష్టంగా కూడా ఎక్కడ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మైసొల్ల నరేందర్, నాయకులు ఎండి.ఫర్దిన్, అజిత్, లింగ స్వామి, సాయి,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో పిపిఆర్ టీకాల పంపిణీ

రామన్నపేట,డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య): రామన్నపేట మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో బుధవారం రోజున పశు సంవర్ధక శాఖ సబ్-సెంటర్, మునిపంపుల జూనియర్ వెటరినరీ అధికారి సయ్యద్ అన్వర్ అలీ కొత్తగూడెం గ్రామంలో గొర్రెలు, మేకలకు కలిపి 1042 జీవాలకు పుర్రు వ్యాధి రాకుండా పిపిఆర్ టీకాలు ఉచితంగా వేశారు. అలాగే గొర్రెలు,



మేకలకు ఫ్లాక్ రిజిస్ట్రేషన్ చేసి వాటి చెవులకు ట్యాగులు వేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటరినరీ అధికారి సయ్యద్ అన్వర్ అలీ, పంచాయతీ సెక్రటరీ ఉయ్యాల పావని, మాజీ సర్పంచ్ చిల్లర కైలాసం, యాదవులు మహేష్, నరేష్, సురేష్, నీల ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## టీజేఎస్ మండల అధ్యక్షునిగా గడ్డం యాదగిరి నియామకం


రామన్నపేట, డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య):
రామన్నపేట మండల తెలంగాణ జన సమితి అధ్యక్షునిగా గడ్డం యాదగిరిని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు దేశపాక శ్రీనివాస్ నియమించారు. ఈ సందర్భంగా గడ్డం యాదగిరి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం సార్ కి,జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌కి, జిల్లా ఉపాధ్యక్షుడు నకరికంటి అశోక్ ,పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ ఆదేశాన్ని పాటిస్తూ పార్టీ బలోపే దానికి కృషి చేస్తానని అన్నారు. ఈనెల 20న యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ప్లీనరీ చౌటుప్పల్‌లో సమావేశం జరుగుతున్నది. ఈ సమావేశం లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## జల యజ్ఞంతో అన్ని గ్రామాలకు సాగు నీరు అందించాలి

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను కోరిన మోటకొండూర్ మండల ప్రజలు

మోటకొండూరు,డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య):
జలయజ్ఞంలో బాగంగా గోదావరి జలాలతో ఆలేరు నియోజక వర్గం మోట కొండూరు మండలంలోని అన్ని గ్రామాలకు సాగు నీరు అందించాలని మోట కొండూరు గ్రామ, మండల ప్రజలు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయి లయ్యను కలిసి కోరారు. గిరిబోయిన గూడెం, మేడికుంటపల్లి ,రాయకుంటపల్లి, గంగబాయి, వర్టూర్, దుర్సుగానిపల్లె, చందేపల్లి ,సింగారం చామాపూర్ ,తేర్యాల



వరకు అన్ని చెరువులను గోలుసుకట్టు ద్వారా నింపాలని కోరారు.

స్పందించిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇరిగేషన్ అధికారులతో చరవాణితో మాట్లాడుతూ తక్షణమే సర్వే నిర్వహించి ఏర్పాట్లను చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్, డైరెక్టర్ తండ రంగయ్య, మాజీ జడ్ పి టి సి లు కోంతం మోహన్ రెడ్డి, గంగపురం మల్లేశ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాని సుబ్రహ్మణ్యం ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదుల్ల సురెందర్ రెడ్డి,కంకాల ఎలేందర్, భూమండ్ల శ్రీనివాస్, రాజశేఖర్, మల్కయ్య,కొల్లూరి యాదగిరి, కోరటికంటి శ్రీదర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ డిఫెండర్‌గా జాతీయ అవార్డు అందుకున్న సురుపంగ శివలింగం

### శుభాకాంక్షలు తెలిపిన పలు పార్టీల నాయకులు ,అధికారులు, ప్రజలు

మోటకొండూరు, డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య):
ఢిల్లీలో జరిగిన సదస్సులో హ్యూమన్ రైట్స్ డిఫెండర్‌గా జాతీయ అవార్డును యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రానికి చెందిన సురుపంగా శివలింగం అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి జిల్లాలోని పలు




పార్టీల నాయకులు,ప్రజా సంఘాల నేతలు,అధికారులు,మండల వాసులు శుభా కంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవార్డుతో నా బాధ్యత రెట్టింపు అయిందని అన్నారు. మానవ హక్కులు కాపాడడం కోసం జిల్లాలో పని చేస్తానని తెలిపారు. సురుపంగా శివలింగం యాత్ర స్వచ్ఛంధ సంస్థ ద్వారా జిల్లాలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కరోనా సమయంలో పెద ప్రజలకు మాస్కు లు, సానిటైజర్ లు, నిత్యావసర సరుకులు పంచారు. పీపుల్స్ మానిటరింగ్ కమిటీలో ఆయన ప్రస్తుతం రాష్ట్ర హోదాలో పని చేస్తూ జిల్లాలో కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తున్నారు. వారి సమస్యలపై పోరాడుతున్నారు. దళిత ,బహుజన ఉద్యమాల్లో ఆయన జిల్లాలో కీలకపాత్ర పోషిస్తూ మానవ హక్కుల కోసం జిల్లాలో తమ దైన శైలిలో అవగాహన కల్పిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. ఆయనకు ఈ అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాప్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

## 5వ బహుజనుల జ్ఞాన జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఓయు ఆర్ట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం

### పాల్గొన్న మూఢనమ్మకాల నిర్మూలన సంఘం (ఏంఎన్ఎస్ ) వ్యవస్థాపకులు డాక్టర్ బైరి నరేష్

ఓయు,డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య):
బహుజనుల జ్ఞాన జాతర నిర్వహణ కమిటీ సభ్యులు కొత్తగా ఓయు ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ గా నియమితులు అయినా ప్రొఫెసర్ కాశీం నీ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తర్వాత 5వ బహుజనుల జ్ఞాన జాతర పోస్టర్ ప్రొఫెసర్ కాశీం ఆవిష్కరించారు. ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ ఈ జ్ఞాన జాతరను ఇలాగే కొనసాగించి పెద్ద మొత్తంలో చేసే విధంగా ప్రణాళికలు వేసుకొమ్మన్ని సూచనలు ఇచ్చారు. మీరు తీసుకున్న నిర్ణయం ఎంతో మంది యువతకు ఉత్తేజాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మూఢనమ్మకాల నిర్మూలన సంఘం (ఏం ఎన్ ఎస్ ) వ్యవస్థాపకులు డాక్టర్ బైరి నరేష్ ,ప్రోజెక్ట్ నవయాన హ్యూమన్ రైట్స్ వ్యవస్థాపకులు వెంగళపూడి విజయ్, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ ఎస్ ఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులు: వేధంత్ మౌర్య, ఏం ఎన్ ఎస్ యూత్ అధ్యక్షులు బైరి అచ్యుత్, ఏం ఎన్ ఎస్ వనపర్తి జిల్లా యూత్ సభ్యులు పగడాల లోకేష్, 5వ బహుజనుల జ్ఞాన జాతర నిర్వహణ కమిటీ సభ్యులు కొండగుర్ల రజినీకాంత్, గోమాస సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా గోశిక కరుణాకర్..

చౌటుప్పల్, డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య):
భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభలు చౌటుప్పల పట్టణంలో 15 16 17 తేదీలలో నిర్వహించారు. 16 17 తేదీలలో ఎస్ ఏం రెడ్డి ఫంక్షన్ హాల్ నందు మహాసభలు నిర్వహించుకుని జిల్లాల విభజన తరువాత యాదాద్రి భువనగిరి జిల్లాగా ఏర్పడి మూడవ మహాసభను నిర్వహించుకొని జిల్లాలోని అనేక సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ మహాసభలో చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శిగా కొనసాగుతున్న గోశిక కరుణాకర్‌ని జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోశిక కరుణాకర్ మాట్లాడుతూ 20 సంవత్సరాల తరువాత చౌటుప్పల్ పట్టణంలో జిల్లా మహాసభలు నిర్వహించడం గొప్ప బహిరంగ సభ చేసుకోవడం మాకు పోరాట స్ఫూర్తిని నింపినయని అన్నారు. ఈ మహాసభలలో జిల్లా కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం వలన ఇంకా మరింత పోరాట పట్టిన తోటి పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యలపై పోరాటానికి తోడుపాటవుతుందని అన్నారు. పార్టీ అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన తెలిపారు.



## గుండాల మండలం వెల్మజాల గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య):
అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం లగచర్ల రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ గుండాల మండల నాయకులు, కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.

మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా ఆదేశాల మేరకు బి ఆర్ యెస్ నాయకులు మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరీ,నాయకత్వ అద్వర్యంలో వెల్మజలలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం రైతులను విడుదల చేయాలని అంబేద్కర్‌కు వినతి దళిత గిరిజన రైతుల పట్ల అణిచివేత చర్యలు చేపడుతోందన్నారు. రైతులపై నమోదైన అక్రమ కేసులను తొలగించి, వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం లగచర్ల రైతుల పట్ల వ్యవహరించిన తీరు సరైనది కాదని నాయకులు పేర్కొన్నారు. రైతులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సుద్దాల బి ఆర్ యెస్ పార్టీ అధ్యక్షుడు కొండపల్లి మోగిలాల్,బి ఆర్ యెస్ నాయకులు,మాజీ సింగిల్ విండో చైర్మన్ కుమార స్వామి,గడ్డమీది మహోదయ్ గౌడ్,వెంకన్న,కాసం నాగేష్,తదితరులు పాల్గొన్నారు.











## శ్రీ సత్య దేవా సహిత అయ్యప్ప దేవాలయంలో పదునెట్టాంబడి మహా పడిపూజ అన్నప్రసాద వితరణ నిర్వహణ


### చౌటుప్పల్ అయ్యప్ప దేవాలయంలో నా పదునెట్టాంబడి పూజ చేసుకోవడం నా అదృష్టం : కందుల యాదయ్య గౌడ్ గురుస్వామి

చౌటుప్పల్, డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య):
అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప 18 వ పదునెట్టంబడి మహా పడిపూజను కందుల యాదయ్య గురు స్వామి - అండలు కుమారుడు నరేష్ బుధవారం అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించారు. ఈ మహా పడిపూజను బొబ్బిళ్ళ మురళి గురుస్వామి కర కమలంలచే పూజ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి మాట్లాడుతూ శ్రీ హరిహర పుత్రుడు అయ్యప్పస్వామి వారీ 18వ శబరి యాత్ర చేయడం సామాన్య మానవులకు సాధ్యమయ్యే పని కాదు శ్రీధర్మశాస్త్ర హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి అనుగ్రహం ఉంటేనే సాధ్యమని అన్నారు ప్రతి ఒక్కరు దైవ మార్గంలో నడుస్తూ ప్రజల పట్ల ప్రతి జీవి పట్ల ప్రేమానురాగాలు అందిస్తూ మళ్ళీ తప్పులు చేయకుండా జీవనం గడపాలని కోరినారు. మహా పడిపూజ చేసిన కందుల యాదయ్య గౌడ్ గురుస్వామి గారు మాట్లాడుతూ 36 సంవత్సరాల క్రితం మొదటిసారి అయ్యప్ప మాల వేసుకున్నాను నా 18వ శబరి యాత్ర పూర్తి కావడానికి నాకు 36 సంవత్సరాలు పట్టింది అయ్యప్ప స్వామి అనుగ్రహం లేనిదే ఇది నాకు సాధ్యం కాలేదు.

చౌటుప్పల అయ్యప్ప దేవాలయంలో 18వ పదినెట్టాంబడి పూజ చేసుకోవడం నా అదృష్టం అయ్యప్ప నామం శరణమయ్యప్ప అని అయ్యప్పనామస్మరణ చేయకపోతే శబరిమల అయ్యప్ప స్వామి దర్శన భాగ్యం కలగదు ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారైనా అయ్యప్ప మాల వేసుకోవాలి అన్నారు

ఈ కార్యక్రమంలో దేవాలయం ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు గురుస్వామి మరియు గురుస్వాములు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ఉప్పు ఆంజనేయులు అంతటి రాము గౌడ్ సుక్క సుదర్శన్ పెద్దగోని రమేష్ గౌడ్ కందుల వెంకటేశం నల్లంకి శ్రీనివాస్ గౌడ్ శేఖర్ గౌడ్ కామిశెట్టి శ్రీనివాస్ గుప్తా చిదుగుళ్ల లింగస్వామి పిల్లి శేఖర్ కుంటల శశికాంత్ ఉస్కగుల నాగరాజుగౌడ్ బోరేం దయాకర్ రెడ్డి దేప అనిల్ పల్సం రాజేష్ గౌడ్ పాశం కృష్ణ శ్రీశైలం యాదవ్ కొలను రాందాస్ దోర్నాల పాండు కడారి నరసింహా తదితరులు పాల్గొన్నారు.




## మైలార్ దేవ్‌పల్లి డివిజన్‌లో ఫుట్పాత్‌లపై నిర్మాణాలను తొలగించిన రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు

గండిపేట్, (వార్త వేదిక సూర్య) :
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఫుట్‌పాత్‌లపై అధికారులు కన్నెర్ర చేశారు. ఫుట్ పాతులపై ఏర్పాటు చేసిన నిర్మాణాలను కూల్చివేశారు. అధికారులు భారీ బందోబస్తు నడుమ బుధవారం కూల్చివేతలను నిర్వహించారు. అందులో భాగంగా భారీ బందోబస్తును రంగంలోకి దింపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడ, బాంబే కాలనీలలో కూల్చివేతలను అధికారులు చేపట్టారు. ఫుట్పాతులపై కూల్చివేతలు ప్రారంభించడంతో స్థానికులు ఒకసారిగా అధికారులతో వాగ్వాదానికి దిగారు. కూల్చివేతలను నిలిపివేయాలంటూ అడ్డుకున్నారు. దీంతో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రంగంలోకి దిగి అధికారులతో మాట్లాడి ఫుట్పాత్ నిర్మాణాలను కూల్చడానికి కాస్త సమయం ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఆదేశాల మేరకు కూల్చివేతలను చేపట్టినట్లు వెల్లడించారు.






## అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్, (వార్తా వేదిక సూర్య):
మండల కేంద్రంలోని గుండ్ల మిట్ట కాలనీలో హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి మహాపూడి మహా పడిపూజ కార్యక్రమం వడ్డేపల్లి వంశీ, వడ్డేపల్లి పవన్ వారి గృహంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొని అయ్యప్ప స్వామి దీవెనలు పొందారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందే యాదయ్య, చిలువేరు అంజయ్య, గునిగంటి రాజు,యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బచ్చన గొని కిరణ్ కుమార్ యాదవ్,యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శి ఉప్పల నాగరాజు, కొండ నవీన్ గౌడ్, గురుస్వామి స్వాములు, ఐలయ్య యాదవ్,దూసరి వెంకటేష్ గౌడ్, బాలగోని బాలరాజ్ గౌడ్, ఏపూరి మహేష్, పందుల కార్తీక్, బల్గురి శివ, రేవనపల్లి గోపాల్, బచ్చనగోని అరుణ్ కుమార్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు






# గుండురి నర్సమ్మ మృతి బాధాకరం

**-నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ డిసెంబర్ 18 న్యూస్ (వార్తా వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గంలోని దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన గుండురి నర్సమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం తాటికోల్ గ్రామంలో గుండురి నర్సమ్మ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నర్సమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్,సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ తుల్జ భవాని అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేత

**బి.ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్**

దేవరకొండ డిసెంబర్ 18 న్యూస్ (వార్తా వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం ముదిగొండ జరుప్ల తండ వాసుల ఆహ్వానం మేరకు జరుప్లా తండలో పర్యటించడం జరిగిందీ ముదిగొండ జరుప్ల తండాలో నూతనంగా నిర్మించనున్న శ్రీ తుల్జా భవాని అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయంగా



అందించడం జరిగింది అనంతరం బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ ని శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలొ జరూప్ల లాలు నాయక్ బాలు నాయక్ పాండు బిచ్య దేవిలాల్ కృష్ణ. భాస్కర్ శంకర రఘు తండా వాసుల తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- డీసీపీ బాల**

గండిపేట్, (వార్త వేదిక సూర్య): సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీసీపీ బాల స్పష్టం చేశారు. బుధవారం మహాత్మా గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు పోలీస్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు ఈ మధ్యకాలంలో పెరిగిపోయాయని అన్నారు.

అనవసరంగా అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవడం, అనవసరంగా ఓటీపీలు, ఇతర డేటాను మరొకరితో పంచుకోవడం చేయవద్దని సూచించారు. దీని ద్వారా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఈ మేరకు జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి చంద్రమోహన్ రెడ్డి, ఇన్స్ట్రక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్- AITUC యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ**

దేవరకొండ డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య): అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ముఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో యడమ సుమతమ్మ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లకు మరియు హెల్పర్లకు ఇచ్చే వేతనాలు అవగింజ అంత అయితే చెప్పే పని మాత్రం చెంతాడు అంత పని భారం ఎక్కువై ఉద్యాగాలు చేయలేక రాజీనామా చేస్తే ఇల్లు గడవక ఏ ప్రభుత్వం వచ్చిన మన బతుకులు మారవు అని ఒక్కొక్క టీచర్ ఆయాలు భయంతో తనువులు చాలిస్టుస్తున్నారు అయినా ఈ ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. చనిపోయిన టీచర్‌కు గాని ఆయాకు గాని ఎలాంటి బెన్ఫిట్స్ అందడం లేదు 45 సంవత్సరాల నుంచి ఉద్యోగం చేస్తున్న అంగన్వాడి టీచర్లకు ఆయాలకు హెల్త్ కార్డులు లేకపోవడం చాలా బాధాకరం అయిన విషయం, మినీ టీచర్లకు వేతనాలు పెంచారు. కానీ వారికి పాత జీతాలే



వేస్తున్నారు తొందరగా దీనికి పరిష్కార మార్గం చూపించాలి మెనూ చార్జీలు పెంచాలి ప్రతినెల వేతనాలు రావడం లేదు వాటిని వెంటనే ఇవ్వాలని మరియు అంగన్వాడి సెంటర్లకు ఇచ్చే సరుకులు మరియు నాణ్యమైన కోడిగుడ్లు ఇవ్వాలి అంగన్వాడి సెంటర్లలో ఫుడ్ గ్యాబ్ లేకుండా ఫుడ్ అందించాలి గత ఆరు నెలల క్రితం రిటైర్డ్ అయిన టీచర్లు మరి ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్‌లకు 2 లక్షల రూపాయలు ఆయాలకు 1 లక్ష రూపాయలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతున్నాం. 2g ఫోన్స్ పనిచేయడం లేదు టాప్స్ వచ్చేవరకు టీచర్ల మీద ఒత్తిడి తీసుకురావద్దని కోరుతున్నాం.రొండు యాపులు కలిపి ఒకే యాప్ చేసి పనిబారం తగ్గించాలి

1) రిటైర్డ్ అయిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ వెంటనే ఇవ్వాలి. పెన్షన్ తొందరగా వచ్చే విధంగా చూడాలి.
2) ఖాళీగా ఉన్న టీచర్ మరియు ఆయాల పోస్టులను భర్తీ చేయాలి.
3) ఆయాలకు టీచర్లగా ప్రమోషన్ ఇచ్చినప్పుడు అర్హులు అయిన టీచర్లకు పరీక్ష లేకుండా సూపర్వైజర్ ప్రమోషన్లు ఎందుకు ఇవ్వరు అని ఆమె ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అర్హులైన ప్రతి ఒక్కరికి పరీక్ష లేకుండా సూపర్వైజర్ పోస్టు ఇవ్వాలి
4) ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలి.
5) సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కనుగుణంగా టీచర్‌కు 26,000 ఆయాకు 18000 వేతనాలు ఇవ్వాలి.
6) పెండింగ్‌లో ఉన్న ఆరోగ్యలక్ష్మి బిల్లులు, ఈవెంట్ బిల్లులు, గ్యాస్ బిల్లులు, మరియు ఇంటి అద్దెలు ఎప్పటికప్పుడు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం.
7) ఇప్పటికే పని చేస్తున్న ఆయాలకు వయస్సుతో నిబంధన లేకుండా ప్రమోషన్లు కల్పించాలి

ఈ కార్యక్రమంలో కోట్ల శోభ రాధికా జ్యోతి అను రాధ నిర్మల భాగ్యమ్మ శాంతబాయి తదితరులు పాల్గొన్నారు.

# 30న నల్లగొండలో జరిగే సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే, పల్లా వెంకట రెడ్డి**

నల్లగొండ డిసెంబర్ 18( వార్తా వేదిక సూర్య ) సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భూస్వామ్య పెట్టుబడిదారి విధానం వ్యతిరేకంగా 100 సంవత్సరాల కాలంగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించి సుదీర్ఘ పోరాట చరిత కలిగిన పార్టీ సిపిఐ అనిలిఅపార్టీ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట రెడ్డిలి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని మగ్దూమ్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ వంద వసంతాల బహిరంగ సభ కరపత్రంను విడుదల చేశారు. ఈసందర్భంగా వెంకట రెడ్డి మాట్లాడుతూ 1925డిసెంబర్ 26న కన్పూర్ లో భారత కమ్యూనిస్టు పార్టీగా ఆవిర్భావి%శీ%చి దేశంలో కష్టజీవుల పక్షాన కార్మిక,రైతాంగ, మహిళా,విద్యార్థి,యువజన హక్కుల కోసం నిరంతరం పోరాట నిర్వహిస్తూ ఆర్థిక అసమానతలు లేని సోషలిస్టు సమాజం కోసం అనేక త్యాగాలతో నిర్మితమైన పార్టీ సిపిఐ అన్నారు.అదేవిదంగా కమ్యూనిస్టు పార్టీ చీలిక వలన కమ్యూనిస్టు లకు కొంత నష్టం జరిగిన ప్రజల హక్కుల కోసం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. 100 సంవత్సరాల సందర్భంగా చిలిపోయిన కమ్యూనిస్టు లు ఐక్యత అయితే పాలక పార్టీలకు ప్రత్యామ్నాయ పార్టీ గా ఉండబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిపిఐ 100 వసంతాల బహిరంగ సభ నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్ జి కళాశాల మైదానంలో ఈనెల 30 న నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సిపిఐ 100 వసంతాల సందర్భంగా సిపిఐ బహిరంగ సభకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నల్లగొండ జిల్లా తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం వారసత్వ ఉద్యమాల ఖిల్లా అన్నారు. సందర్భంగా డిసెంబర్ 30న జరిగే సిపిఐ బహిరంగ సభకు సిపిఐ బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద విధానాలను అమలు చేయడమే కాకుండా రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న బిజెపి తర ప్రభుత్వాలను పడగొట్టి తమ ప్రభుత్వ ఏర్పరచుకునేందుకు అనేక కుట్రలు చేయడం జరిగిందని ఈ నేపథ్యంలో జెమిలి ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. దేశంలో




శ్రేణులతో పాటు కమ్యూనిస్టు అభిమానులు నూతన ఉత్తేజంతో తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు,, దేశంలో ప్రజలను జమ్మికులు చేసే మూడోసారి అధికారంలోకి చేపట్టిన మోడీ ప్రభుత్వం మళ్లీ జమిలి ఎన్నికల నిర్వహించాలని పార్లమెంట్లో బిల్లు తీసుకురావడానికి సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని ధ్వంసం చేయడం కోసమే ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశాన్ని తెరమీద తీసుకురావడం జరిగిందన్నారు. ఇండియాకుటంలోన అన్ని పార్టీలతో పాటు సిపిఐ కూడా జమిలి ఎన్నిక బిల్లు ను వ్యతిరేకిస్తుందని స్పష్టం చేశారు. ఈలివిలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సినియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి ఉజ్జిని రత్నాకర్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఆర్ అంజచారి, బంటు వెంకటేశ్వర్లు, బొల్గురి నర్సింహా, తీర్పారి వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గాదెపాక రమేష్, కె ఎస్ రెడ్డిలి , తదితరులు పాల్గొన్నారు.

# వేసంగి పంటలకు రైతుబంధు నిధులు విడుదల చేయాలి

**సబ్ కలెక్టర్‌కి రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం**

మిర్యాలగూడ (వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వానాకాలం, వేసంగి పంటలకు తక్షణమే రైతుబంధు నిధులను ఒకేసారి విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు మరియు మిర్యాలగూడ పట్టణంలో గల సబ్ కలెక్టర్ గారి కార్యాలయంలో సబ్ కలెక్టర్ గారికి పై డిమాండ్ పై వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఎన్నికల ముందు ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ రైతులందరికి అమలు కాలేదని ఇంకా 40% రైతులు రుణమాఫీ వస్తుందా రాదా అని ఆందోళనలో ఉన్నారని వారు పేర్కొన్నారు.

రైతుబంధు పేరు మార్చి ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా వానకాలం ఏసంగి




పంటలకు అమలు కాక రైతాంగం తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నదని పెట్టుబడి లేక రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని దానివలన రైతాంగం వ్యవసాయానికి పెట్టుబడుల కొరకు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తెచ్చి నష్టపోవుతున్నారని వారు పేర్కొన్నారు.

కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయాలని మరియు వాన కాలం వేసంగి పంటకు ఒకేసారి రైతు భరోసా నిధులు విడుదల చేయాలని లేకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాగిరెడ్డి మంగారెడ్డి, కల్లుగీత సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు, సిఐటియు జిల్లా నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, రైతు సంఘం మిర్యాలగూడ మండల అధ్యక్షులు పి. గోవింద్ రెడ్డి, రైతు సంఘం మిర్యాల మండల కార్యదర్శి కోట్ల శ్రీనివాసరెడ్డి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గోలి వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, కందుకూరి రమేష్, చనగాని సైదమ్మ, బొగ్గారపు కృష్ణయ్య, కన్నకంటి రామకృష్ణ, కాంత రెడ్డి, పొదిళ్ల శ్రీనివాస్,కోన్ రెడ్డి వెంకటరెడ్డి,మట్టపల్లి వెంకటేశ్వర్లు, ధరవత్ మంగ, జిల్లా నగేష్,మద్రి పద్మ,రవి,తదితరులు పాల్గొన్నారు







# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన జాగ్రత్తగా చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

దేవరకొండ డిసెంబర్ 18 న్యూస్ (వార్తా వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గంలోని బుధవారం ఆమె నల్గొండ జిల్లా, కొండమల్లేపల్లి మండలం గుర్రపు తండా గ్రామ పంచాయతీ పరిధి లోని దర్గా తాండ లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనను తనిఖీ చేశారు. ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారు ఫోటోతో సహా, ఇల్లు మొత్తం కవర్ అయ్యే విధంగా ఫోటోలు తీయాలని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుని ఉండి వలస వెళ్లిన వారికి ఫోన్ లేదా ఇతర మార్గాల ద్వారా సర్వే సమాచారం తెలియజేసి తక్షణమే గ్రామానికి వచ్చి వివరాలను ఇచ్చే విధంగా సమాచారం అందించాలని చెప్పారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న గ్యారంటీలకు ఎవరైనా గతంలో దరఖాస్తు చేసుకోనట్లయితే ప్రస్తుతం ఎం పి డి ఓ కార్యాలయాలాలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన మీ- సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. సర్వే సందర్భంగా పూర్తి వివరాలను అప్లోడ్ చేయాలని, ఎవరైనా దరఖాస్తు దారు అందుబాటులో లేనట్లయితే పాక్షికంగా అప్లోడ్ చేసి, అనంతరం ఎట్టి పరిస్థితులలో ఆ వివరాలు, అందుకు సంబంధించిన ధ్రువపత్రాలను అప్లోడ్ చేయాలని చెప్పారు. కలెక్టర్ గారి వెంట దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి,గృహ నిర్మాణ శాఖ పి డి రాజ్ కుమార్, కొండమల్లేపల్లి ఎంపీడీవో బాలరాజు రెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




42
మంత్రి జూపల్లి కృష్ణారావు కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల, డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య):
జగిత్యాల నియోజకవర్గానికి టూరిజం ప్రాజెక్ట్ మంజూరు చేయాలని,జగిత్యాల అర్బన్ మండలం అంబారీ పెట్ లో నగర్ వన్ ప్రాజెక్ట్ మరియు బీర్ పూర్ మండల రోళ్ళ వాగు ప్రాజెక్ట్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసే విధంగా చూడాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ బుధవారం పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయన కలిశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రిని కలవగా సానుకూలంగా స్పందించారని టూరిజం ప్రాజెక్ట్ ,నిధుల మంజూరుకు హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. జగిత్యాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## 18 వార్డులో అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్

**గండిపేట్,(వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18 వ వార్డులో అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్ గౌడ్ అన్నారు. బుధవారం 18వ వార్డు దాత్రి కాలనీలో సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ ప్రతినిధి పరిశీలించారు. ఈ సందర్భంగా





చేపడుతున్న పనులను ఆయన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వార్డులో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మంచినీరు,రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ పరేడ్‌కు ఎంపికయిన ఎంజీఐటీ విద్యార్థిని నేహ శ్రీ

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):**
మహాత్మా గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోని ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో ఐదవ సెమిస్టర్ చదువుతున్న ఏ నేహా శ్రీ ఢిల్లీలో జనవరిలో జరిగే రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపిక అయిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఏదో ఒక లక్ష్యంతో ముందుకు సాగాలని అన్నారు.




ప్రతిభ చూపిన నేహశ్రీని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఇలాంటి పోటీల్లో విద్యార్థులు పాల్గొని సత్తా చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కే సుధాకర్ రెడ్డి, విభాగాధిపతి డాక్టర్ ఎస్పి సింగ్, డాక్టర్ ఎం రవిచందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జి బాల్ రెడ్డి తదితరులు నేహశ్రీని అభినందించారు.

## సీఎం కప్ క్రీడలలో మహేశ్వరం మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**మహేశ్వరం (వార్త విద్య సూర్య):** మండల కేంద్రంలోని గడికోట మైదానంలో సీఎం కప్ క్రీడా పోటీలను అంగరంగ వైభవంగా ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క పోటీలలో మోడల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరచడం జరిగింది.
వాలి బాల్ బాలికల విభాగంలో ప్రథమ బహుమతి, కోకో బాలుర విభాగంలో ద్వితీయ బహుమతి, కబడ్డీ బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి, వాలి బాల్ బాలుర విభాగంలో ద్వితీయ బహుమతులను గెలుపొందడం జరిగింది.విద్యార్థుల అత్యుత్తమ




ప్రతిభ పట్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గోపి,విద్యార్థులకు అభినందనలను తెలియజేశారు. కళాశాల పీటీ తేజ, మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే విధంగా ప్రోత్సహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల ఎంపిడిఓ శైలజ రెడ్డి , పీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి, ఎంఈఓ కస్నా నాయక్, ఇతర కాంగ్రెస్ నాయకులు,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణంతో నిరుపేదల కల సాకారం..

**- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**జగిత్యాల, డిసెంబర్ 18 న్యూస్ (వార్తా వేదిక సూర్య):**
జగిత్యాల నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో జగిత్యాల పట్టణ 36వ వార్డు కి చెందిన చేట్పల్లి కిషన్ విమల దంపతుల గృహ ప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ రాధిక దంపతులు,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో డబల్ బెడ్ రూం ఇండ్ల పాత బకాయిలు,మౌలిక సదుపాయాలు డ్రైనేజీ లు,సెప్టిక్ ట్యాంక్ ,కరెంటు,నీటి వసతుల కోసం దాదాపు 66 కొట్ల నిదులు మంజూరు చేయటం జరిగిందన్నారు.

గతం ప్రభుత్వం లో కేటాయించిన డబల్ బెడ్ రూం ఇండ్ల ను ఏ నియోజకవర్గం లో కూడా నిర్మించలేదని జగిత్యాలలో మాత్రమే 4520 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది.

ప్రజల డబ్బు ప్రజల అవసరాలు,అభివృద్ధికి కేటాయించడం ప్రజా ప్రతినిదులు భాధ్యత అని తెలిపారు.

అతి త్వరలోనే డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక సదుపాయాలు కల్పన పనులు పూర్తి చేసి,లబ్ధిదారుల అందరికీ అందించే విధంగా ప్రయత్నం చేస్తా అని అన్నారు

ఆహ్వానించిన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి, AE శరన్, నాయకులు ప్రభాత్ సింగ్ ఠాగూర్ ,శ్రీరామ్ బిక్షపతి ,పోతూనుక మహేష్, రంగు మహేష్ ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.














## ఖానాపూర్‌లో రూ.35 వేల సొంత నిధులతో అంగన్వాడీ కేంద్రంలో పెయింటింగ్ చేయించిన కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు తనవంతు చొరవ చూపుతానని కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ లో రూ.35 వేల సొంత నిధులతో కౌన్సిలర్ పెయింటింగ్ పనులు, బొమ్మలను వేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలను అభివృద్ధి చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన వివరించారు. తన సొంత నిధులతో అంగన్వాడీ కేంద్రానికి బొమ్మలను వేయించడం, పెయింటింగ్ చేయించడం ఆనందంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ స్కూల్ కేజీ బీవీ మహిళా శక్తి భవనాల స్థలాల కోసం అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల, డిసెంబర్ 18 (వార్తా వేదిక సూర్య):**
జగిత్యాల అర్ డి వో కార్యాలయంలో జగిత్యాల కు ప్రభుత్వం ద్వారా మంజూరవుతున్న నవోదయ స్కూల్, కేజీబీవి కోసం జగిత్యాల రూరల్ మండలం లో ,మహిళ శక్తి భవనానికి జగిత్యాల పట్టణంలో అవసరమైన స్థలం కేటాయించడం కోసం బుధవారం ఆర్డిఓ కార్యాలయంలో అధికారులతో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ చర్చించారు.

అనువైన ఉత్సవాలు చూడాలని అధికారులతో మాట్లాడారు.
ఈ కార్యక్ర మంలో ఆర్డిఓ మదుసుదన్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అదానీకి రేవంత్ రెడ్డి ఏజెంట్

- అదానీతో 12,400 కోట్ల ఒప్పందాలు రద్దు చేసుకోవాలి
- రామన్నపేటలో అదానీ సిమెంట్ ఫ్యాక్టరీకి రేవంత్ అనుమతులు
- కాంగ్రెస్ నేతలపై సీపీ సీవీ ఆనంద్ కేసులు పెట్టాలి.
- అసెంబ్లీ మీడియా పాయింట్ లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే టి .హరీష్ రావు

**హైదరాబాద్,(వార్తా వేదిక సూర్య):** రేవంత్ రెడ్డి సర్కస్ ఫీట్లు చూసి ఊసరవెల్లి సిగ్గుపడుతుంది.ఢిల్లీలో దోస్తీ,గల్లీలో కుస్తీ చేస్తున్నారు. రాజ్ భవన్ ముట్టడిలో కేసీఆర్ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. మేము రేవంత్ రెడ్డి,ఆదానీ ఫోటోతో అసెంబ్లీకి వస్తే మమమ్మల్ని అడ్డుకున్నారు. అదానీతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం 12 వేల కోట్ల ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి.

అదానీపై రేవంత్ రెడ్డి పోరాటం నిజమైతే, ఒప్పందాలు ఎందుకు రద్దు చేసుకోవడం లేదు అదానీకి వంద కోట్లు వాపస్ ఇచ్చినట్లు 12,400 కోట్ల ఒప్పందాలు రద్దు చేసుకోవాలి. రామన్నపేటలో అదానీ సిమెంట్ ఫ్యాక్టరీకి రేవంత్ అనుమతులు



ఇస్తున్నారు. అదానీకి రేవంత్ రెడ్డి కొమ్ముకాస్తున్నారు. రోడ్డుపై రేవంత్ రెడ్డి సర్కస్ ఫీట్లు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అదానీకి ఏజెంట్‌లా పని చేస్తున్నారు.

అదానీకి రెడ్ కార్పెట్ వేసి తెలంగాణ పరవును,రాహుల్ గాంధీ పరువును రేవంత్ రెడ్డి మంట కలిపారు. రేపు అసెంబ్లీలో అదానీ,రేవంత్ రెడ్డి సంబంధంపై చర్చ పెట్టాలి. రాజ్ భవన్ ముట్టడిలో అదానీ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడలేదు. రేవంత్ రెడ్డి పార్టీ తిడితే 100 కోట్లు అదానీకి వాపస్ ఇచ్చారు. చట్టం అందరికీ సమానం అయితే కాంగ్రెస్ నేతలపై సీపీ సీవీ ఆనంద్ కేసులు పెట్టాలి.

## శ్రీతేజ్‌ను పరామర్శించిన అల్లు అరవింద్

**హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య):** సంధ్య థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడిన శ్రీతేజ్‌ను సినీ నటుడు అల్లు అర్జున్ తండ్రి, నిర్మాత అల్లు అరవింద్ పరామర్శించారు. సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించి, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని సంధ్య థియేటర్




వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడిన శ్రీతేజ్ రెండు వారాలుగా కిమ్స్ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారు. శ్రీతేజ్ ఆరోగ్యం విషమంగానే ఉంది కిమ్స్ వైద్యులు చైతన్, విష్ణుతేజ్ నిన్న రాత్రి వెల్లడించారు. ఐసీయూలో వెంటిలెటర్‌పై ఉన్నట్లు చెప్పారు. మెదడుకు ఆక్సిజన్ సరిగ్గా అందడం లేదని, బాలుడిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.

# హరిహర వీరమల్లుకి డేట్లు కేటాయించారా?



హరిహర వీరమల్లు- షూటింగ్ పూర్తయిందా? ప్రస్తుతం పవన్ పూర్తిగా ఓజీ కే డేట్లు కేటాయించారా? అంటే అదిరిపోయే ట్విస్ట్ బయట పడింది. ఇంత వరకూ వీరమల్లు షూటింగ్ పూర్తవ్వలేదు అన్న విషయం బయటకు వచ్చింది. ఓ 20 రోజుల క్రితం పవన్ కళ్యాణ్ షూటింగ్ కి డేట్లు కేటాయించినట్లు...మరో నాలుగు రోజులు పవన్ సెట్స్ కి వస్తే ఆయన పార్ట్ సహా నెలాఖరుకు మొత్తం షూటింగ్ పూర్తవుతుందని అంతా భావించారు. కానీ టీమ్ వేసుకున్న ప్లానింగ్ ఏది జరగలేదని తాజాగా ప్రూవ్ అయింది. శంకర్ స్కెచ్ అంటే అది.. తాజాగా వీరమల్లుకు సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ అప్ డేట్ వచ్చింది. పవన్ కళ్యాణ్ ఈనెల 22, 23 తేదీల వరకూ షూట్ కి వస్తే అతడి పార్ట్ సహా షూటింగ్ మొత్తం పూర్తి చేయాలనుకున్నారుట. కానీ పవన్ కళ్యాణ్ రాజకీయ బిజీ షెడ్యూల్ కారణంగా షూట్ కి బ్రేక్ పడింది. మరి ఇప్పుడు పరిస్థితి ఏంటి? అంటే పవన్ కళ్యాణ్ ఇప్పటి నుంచైనా షూట్‌కి వస్తే గనుక ఈనెలఖరుకల్లా అతడి పోర్షన్ సహా షూటింగ్ మొత్తం పూర్తి చేయాలని టీమ్ ప్లాన్ చేసుకుని రెడీగా ఉంది.

ఇదంతా జరగాలి అంటే? పవన్ కళ్యాణ్ ఉన్న పళంగా వీరమల్లు సెట్స్ కి వెళ్లాలి. పవన్ కళ్యాణ్ పెండింగ్ షూటింగ్ పూర్తి చేస్తే మిగతా పనులు చకచకా పూర్తి చేయాలని మేకర్స్ సిద్దంగా ఉన్నారు.షూటింగ్ పూర్తయిన వరకూ పోస్ట్ ప్రొడక్షన పనులు కూడా ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నారు. ఆ నమ్మకంతోనే మార్చిలో రిలీజ్ తేదీ ఇవ్వగలిగారు. కానీ పవన్ పెండింగ్ పూర్తి చేయడంలో జాప్యం వహించడంతో? వీరమల్లు టీమ్ లో ఇప్పుడు కంగారు మొదలైంది. ప్రకటించిన తేదికి రిలీజ్ చేయగలమా? లేదా? అన్న గుబులు కనిపిస్తుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ థాయ్‌లాండ్‌లో ఉన్నారు. అక్కడ ఓజీ షూటింగ్‌లో పాల్గొంటున్నారు.

# TFDC ఛైర్మన్‌గా దిల్ రాజు

తెలంగాణ ఫిల్మ్ డెవల్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రెండేళ్ల పాటు TFDC ఛైర్మన్ పదవిలో కొనసాగనున్న దిల్ రాజు తాజాగా బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఉదయం తన ఛాంబర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం TFDC ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు విచ్చేసి దిల్ రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. TFDC ఛైర్మన్‌గా దిల్ రాజును రేవంత్ రెడ్డి నియమించడం వల్ల సినీ ఇండస్ట్రీకి మరింత మేలు జరుగుతుందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పటికే రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దిల్ రాజు థ్యాంక్స్ చెప్పారు. ఈ సందర్భంగా సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమీషనర్ డా. హరీష్ దిల్ రాజును పుష్పగుచ్చాలతో అభినందిం చారు. ఈ కార్యక్రమానికి పలువురు సినీ రంగ ప్రముఖులు హాజరై దిల్ రాజ్ ను అభినందించారు. పదవీ భాద్యతలు చేపట్టిన అనంతరం, తెలంగాణా రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ దిల్ రాజ్ మాట్లాడుతూ, తెలంగాణా లో ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఇండస్ట్రీ కి చెందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వనున్నట్లు చెప్పారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ కి చెందిన షూటింగ్స్ తెలంగాణా లో మరింత ఎక్కువగా జరిగే విధంగా ప్రయత్నిస్తానని, తెలంగాణాకు చెందిన సినిమాల ప్రోత్సాహానికి ప్రాధాన్యత నిస్తామని తెలిపారు. అదేవిధంగా ఎక్సిహిబిటర్స్ సమస్యల పరిష్కారంతో పాటు, సినీ నిర్మాతలకు షూటింగ్ ల అనుమతులను సింగల్ విండో ద్వారా లభించేందుకు కృషి చేస్తానని దిల్ రాజ్ పేర్కొన్నారు.





# టిల్లు బ్యూటీతో పవన్ రొమాన్స్?

ఒక్కోసారి హీరోయిన్స్ ఇట్టే ఫేమస్ అయిపోతుంటారు. కొందరు హీరోయిన్స్ మాత్రం నటిగా కంటే వారు చేసిన పాత్ర గుర్తుండిపోవడం అనేది చాలా అరుదుగా జరుగుతుంటుంది. ఇపుడు ఉన్న యంగ్ హీరోయిన్స్ లో ఒక్క హీరోయిన్ మాత్రం కుర్రాళ్ల హృదయాలు కొల్లగొట్టి ఓ రేంజ్‌లో ఫేమ్ తెచ్చుకుంది. ఆమె ఎవరో కాదు కన్నడ నటి నేహా శెట్టి. తన ఎంట్రీ టాలీవుడ్ లో సింపుల్ గానే ఇచ్చినప్పటికీ తన కెరీర్ లో బ్రేకింగ్ సినిమా మాత్రం "డీజే టిల్లు" అని చెప్పాలి. ఈ సినిమాలో హీరో సిద్ధూ జొన్నలగడ్డ చేసిన టిల్లు రోల్ కూడా టాలీవుడ్‌లో ఎంత క్లిక్ అయ్యిందో తన పాటుగా రాధికగా నేహా శెట్టి కూడా ఫేమస్ అయ్యిపోయింది. అక్కడి నుంచి తన హాట్ షో మాత్రమే కాకుండా నటిగా కూడా మిడ్ రేంజ్ సినిమాలు చేస్తుంది. కానీ ఇపుడు ఈ ముద్దుగుమ్మ తన కెరీర్ లో క్రేజీ ఆఫర్ ని కొట్టేసినట్టుగా సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఏకంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాలో ఛాన్స్ కొట్టేసినట్టుగా ఫిలింనగర్‌లో రూమర్స్ వినిపిస్తున్నాయి. ఆ సినిమా కూడా పవన్ కెరీర్‌లోనే భారీ అంచనాలు ఉన్న చిత్రం "ఓజి" అట. పవన్ కళ్యాణ్, సాహెూ ఫేం సుజీత్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రంలో ఈ యంగ్ అండ్ హాట్ బ్యూటీ స్పెషల్ ఐటెం సాంగ్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. ఇపుడు నడుస్తున్న బ్యాంకాక్ షెడ్యూల్‌లోనే ఈమెపై అక్కడే ఈ సాంగ్‌ని మేకర్స్ చేస్తున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది. అయితే పవన్ ఈ సినిమా షూటింగ్ లో లేరని తెలిసిందే. సో పవన్ తో ఈమెకి స్క్రీన్ స్పేస్ లేదనే చెప్పాలి. బహుశా ఈ సినిమాలో కీలకపాత్ర పోషిస్తున్న బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీతో ఈ సాంగ్ ఉండి ఉండొచ్చు అని చెప్పాలి. ప్రస్తుతం అయితే ఈ హిట్ బ్యూటీ ప్రెజెన్స్ సినిమాలో ఉన్నట్టే తెలుస్తుంది.





## డిసెంబర్ 27న

# 'మ్యాక్స్'

కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ కథానాయకుడిగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్ 'మ్యాక్స్'. వెర్సటైల్ ఆర్టిస్ట్ వరలక్ష్మీ శరత్ కుమార్, పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు పొందిన టాలీవుడ్ నటుడు సునీల్ కీలక పాత్రల్లో నటించారు. వీ క్రియేషన్స్, కిచ్చా క్రియేషన్స్ సంస్థలపై కోలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ కలైపులి ఎస్ థాను ఈ చిత్రాన్ని నిర్మించారు. విజయ్ కార్తికేయ దర్శకత్వం వహించారు. డిసెంబర్ 27న ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ద్వారా తెలుగులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. యాక్షన్ థ్రిల్లర్ సినిమాగా తెరకెక్కిన 'మ్యాక్స్'లో అర్జున్ మహాక్షయ్ అనే పవర్ ఫుల్ పోలీస్ అధికారిగా కిచ్చా సుదీప్ కనిపించనున్నారు. ఆల్రెడీ విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది.

# HIT: The 3rd Case ఎక్స్‌టెన్సివ్ కాశ్మీర్ షెడ్యూల్

నేచురల్ స్టార్ నాని తన HIT: The 3rd Caseలో మోస్ట్ ఇంటెన్స్ క్యారెక్టర్ లో కనిపిస్తున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమా పై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. నాని హిట్ ఆఫీసర్‌గా కనిపించనున్న ఈ చిత్రం క్రైమ్ థ్రిల్లర్‌గా ఉండనుంది. ఈ మూవీ న్యూ షూటింగ్ షెడ్యూల్ కాశ్మీర్‌లో ప్రారంభమైంది, ఇక్కడ టీం ఇతర కీలక సన్నివేశాలతో పాటు నాని, ఫైటర్స్ టీంతో కూడిన ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాన్ని చిత్రీకరిస్తుంది. ఇప్పటికే నిర్మాతలు సినిమా విడుదల తేదీని అనౌన్స్ చేయడమతో ప్రొడక్షన్ పనులు సజావుగా సాగుతున్నాయి. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. నాని క్యారెక్టర్ ఇటీవలి గ్లింప్స్‌లో చూపినట్లుగా, ఇంటెన్స్, ఫెరోషియస్‌గా ఉంటుంది. తన పాత్ర టఫ్, డైనమిక్ పర్సోనకి సరిపోయేలా నాని అద్భుతంగా మేక్‌ఓవర్ అయ్యారు. ఈ చిత్రంలో ట్యాలెంటెడ్ టెక్నికల్ టీం వర్క్ చేస్తున్నారు.



## ఏప్రిల్ 10న 'జాక్- కొంచెం క్రాక్'

సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం మంచి ఫాంలో ఉన్నారు. డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ అంటూ యూత్, మాస్ ఆడియెన్స్‌లో క్రేజీ ఫాలోయింగ్‌ను సంపాదించుకున్నారు. ఈయన కథాయకుడిగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న తాజా చిత్రం 'జాక్'. 'కొంచెం క్రాక్' అనేది ట్యాగ్ లైన్. శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్.ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సిద్దు జొన్నలగడ్డ సరసన బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య నటిస్తున్నారు. కీలక పాత్రలో ప్రకాష్ రాజ్, నరేష్, బ్రహ్మాజీ వంటి వారు కనిపించనున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ 80 శాతం పైగానే పూర్తయ్యింది. శరవేగంగా షూటింగ్ చేస్తున్న చిత్రయూనిట్ తాజాగా ఓ అప్‌డేట్ ఇచ్చింది. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ఈ మూవీని గ్రాండ్‌గా విడుదల చేయబోతోన్నారు.



## కాశీ డివైన్ షూట్స్‌లో తండేల్

యువ సామ్రాట్ నాగ చైతన్య హైలీ యాంటిసిపేటెడ్ మూవీ తండేల్. చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. మోస్ట్ ట్యాలెంటెడ్ సాయి పల్లవి కథానాయికగా నటిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతాన్ని అందించారు, ఫస్ట్ సింగిల్ బుజ్జి తల్లి ఇప్పటికే 30 ఎమ్ం వ్యూస్ తో అన్ని మ్యూజిక్ చార్ట్‌లలో అగ్రస్థానంలో ఉంది. మూవీ సెకండ్ సింగిల్-శివశక్తిని డిసెంబర్ 22న కాశీలోని డివైన్ ఘాట్స్ లో లాంచ్ చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. శ్రీకాకుళం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, పురాతన శ్రీ ముఖలింగం శివాలయాన్ని ప్రతిబింబించే ఈ పాట సంగీతపరంగా, విజువల్‌గా అద్భుతంగా వుండబోతోంది. పండుగను అత్యంత వైభవంగా జరుపుకునే అనుభూతిని అందిస్తామని మేకర్స్ వాగ్దానం చేశారు. ఈ జాతర పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. శివ శక్తికి సంబంధించిన పోస్టర్ నాగ చైతన్య, సాయి పల్లవి పవర్ ఫుల్ శివ శక్తి ఫోజ్ లో కనిపించడం ఆకట్టుకుంది. చుట్టూ పెద్ద సంఖ్యలో జనసమూహం, వారి సంప్రదాయ వస్త్రధారణ జాతర ఉత్సాహపూరిత వాతావరణం పాట యొక్క ఆధ్యాత్మిక ఇతివృత్తానికి జీవం పోస్తాయి. ఈ పాటను భారీ బడ్జెట్‌తో గ్రాండ్ స్కేల్ లో చిత్రీకరించారు, ఇది ఇప్పటివరకు నాగ చైతన్య కు మోస్ట్ ఎక్సపెన్సీవ్ ట్రాక్‌గా నిలిచింది.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**